
# భద్రాచలంలో నకిలీ డాక్టర్ అరెస్ట్

- కటకటాల్లోకి 'నకిలీ' శంకర్ దాదా ఎంబిబిఎస్.
- నకిలీ సర్టిఫికెట్లతో రోగుల ప్రాణాలతో చెలగాటం
- అర్హత లేకుండానే వైద్యం.. ఆయుషీ నర్సింగ్ హోం సీజ్
- తనిఖీల్లో దొరికిపోయిన రాజశేఖర్ బాబు
- తల్లి సహకారంతో భారీ మోసం: నిందితుడు రాజశేఖర్ బాబు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన సీఐ నాగరాజు

2 లో




DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, ఫిబ్రవరి 2, 2026



# కర్ర పట్టిన కాంతారావు

- బీఆర్ఎస్ నిరసన ఉద్రిక్తం..
- రాస్తారోకోలు, ధర్నాలతో నిరసన..
- సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తే ఊరుకోం : కాంగ్రెస్
- రెచ్చిపోయిన బీఆర్ఎస్ శ్రేణులు
- ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం తప్పు
- భవిష్యత్తులో ఏ ఒక్కరిని విడిచి పెట్టే ప్రసక్తే లేదు
- మాస్ వార్నింగ్ ఇచ్చిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

8 లో

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష హోదాలో ఉన్న భారతీయ రాష్ట్ర సమితి మధ్య రాజకీయ ఘర్షణలు వ్యక్తిగత స్థాయికి చేరుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల చోటుచేసుకున్న నిరసనలు, ఎదురెదురైన ధర్నాలు, మాటల యుద్ధాలు ఇప్పుడు శారీరక దాడుల దిశగా మళ్లుతున్నాయన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గతంలో కూడా అధికార, ప్రతిపక్షాల మధ్య ఉద్రిక్తతలు హింసాత్మక ఘటనలకు దారి తీసిన సందర్భాలు రాష్ట్ర రాజకీయాలలోనే కాక మణుగూరు చరిత్రలో కూడా ఉన్నాయి. అప్పట్లో పరస్పర దాడులు, కేసులు, అరెస్టులతో ప్రజాజీవితం స్థంభించిన దాఖలాలు కనిపించాయి. ప్రస్తుత పరిస్థితి కూడా అదుపు తప్పితే రాజకీయ పోరు రోడ్లపైకి రావచ్చన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వంపై ప్రతిపక్షం ఆగ్రహం పెరుగుతుండగా, అధికార పార్టీ కఠిన వైఖరి తీసుకుంటుందన్న విమర్శలు వస్తున్నాయి. ఈ అంతర్గత ఘర్షణలు కొనసాగితే శాంతిభద్రతలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు చర్చల ద్వారా పరిష్కరించాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. లేకపోతే రాజకీయ పోరు వ్యక్తిగత ప్రతీకారంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో ఈ పరిస్థితి ఎలా మలుపు తిరుగుతుందన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది





మణుగూరు, డీడీ9 వార్త



## భద్రాద్రిలో గోదావరి నదీ హారతి


- మాఘ పూర్ణిమ సందర్భంగా వైభవంగా నదీ పూజలు
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

6 లో

## ఐదవ రోజూ తగ్గని భక్తుల జోరు

- మేడారం మహాజాతర తర్వాత కూడా కొనసాగుతున్న మొక్కులు
- వనంలో కొలువు దీరిన సమ్మక్క – సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు
- బుధ, గురువారాలు తిరుగు పండుగగా మారిన మేడారం

10 లో



## మేడారం జాతర దిగ్విజయం

- చరిత్రాత్మక విజయానికి ప్రతి ఒక్కరి సేవ అమూల్యం
- గద్దెల పనులు ప్రపంచంలోనే చరిత్రాత్మకం
- మంత్రి సీతక్క

5 లో






# సేవా పథంలో భద్రాచలం రెడ్ క్రాస్ అభినందనీయం


- యేగి సూర్యనారాయణకు 'గౌరవ డాక్టరేట్' రావడం గర్వకారణం: తాళ్ళూరి పంచాక్షరయ్య

**భద్రాచలం, ఫిబ్రవరి 1 (డిడి9 వార్త)**
భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు ఎంతో ఆదర్శవంతమైనవని తాళ్ళూరి పంచాక్షరయ్య ట్రస్టు అధ్యక్షులు శ్రీ తాళ్ళూరి పంచాక్షరయ్య కొనియాడారు. రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం కార్యదర్శి యేగి సూర్యనారాయణ సామాజిక సేవలను గుర్తించి ఆయనకు గౌరవ డాక్టరేట్ వరించిన సందర్భంగా ఆదివారం స్థానిక రెడ్డి సత్రంలో అభినందన సభ నిర్వహించారు. ఐఆర్సీఎస్ కోఆర్డినేటర్ డా॥ ఎస్.ఎల్. కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పంచాక్షరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థలు తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఐఆర్సీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా॥ కాంతారావు మాట్లాడుతూ.. అంధత్వ నివారణకు కంటి శస్త్రచికిత్సలు, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు, సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియా బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా రెడ్ క్రాస్ ఆస్పత్రిని అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో గిరిజన ప్రాంతాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. గత ఐదేళ్లలో రెడ్ క్రాస్ చేసిన సేవలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. మరణానంతరం దేహదానం చేస్తా: డా॥ యేగి సూర్యనారాయణ సన్మాన గ్రహీత డా॥ యేగి సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ తర్వాత సామాజిక సేవలో నిమగ్నమవ్వడం వల్లే ఈ గుర్తింపు లభించిందన్నారు. తన మరణానంతరం కూడా తన దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం దానం చేస్తానని ప్రకటించి అందరినీ ఆకట్టుకున్నారు. పి. దేశప్ప ప్రోగ్రామ్ చైర్మన్‌గా వ్యవహరించిన ఈ సభలో లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, ఐఎంఏ, గ్రీన్ భద్రాద్రి, వాసవి క్లబ్ వంటి పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా॥ భాను ప్రసాద్, డా॥ సుదర్శన్‌రావు, డా॥ రమేష్ చంద్ర, డా॥ కామేశ్వరరావు మరియు వివిధ సంస్థల ప్రతినిధులు రాజారెడ్డి, జగదీష్, కమలా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో 'నకిలీ' డాక్టర్ అరెస్ట్

- కటకటాల్లోకి 'నకిలీ' శంకర్ దాదా ఎంబిబిఎస్.
- నకిలీ సర్టిఫికెట్లతో రోగుల ప్రాణాలతో చెలగాటం
- అర్హత లేకుండానే వైద్యం.. ఆయుషీ నర్సింగ్ హోం సీజ్
- తనిఖీల్లో దొరికిపోయిన రాజశేఖర్ బాబు
- తల్లి సహకారంతో భారీ మోసం: నిందితుడు రాజశేఖర్ బాబు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన సీఐ నాగరాజు



**భద్రాచలం, ఫిబ్రవరి 1 ( డిడి9 వార్త )**
భద్రాచలం పుణ్యక్షేత్రంలో భద్రాచలం పట్టణంలో ఎటువంటి వైద్య అర్హతలు లేకుండా నకిలీ సర్టిఫికెట్లతో దర్జాగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఒక 'నకిలీ' శంకర్ దాదా ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఎటువంటి వైద్య అర్హతలు లేకపోయినా, నకిలీ సర్టిఫికెట్లతో దర్జాగా దవాఖానా నడుపుతున్న ముత్తవరపు రాజశేఖర్ బాబు గుట్టును వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రట్టు చేశారు. పట్టణంలోని యూబీ రోడ్డులో గల 'ఆయుషీ నర్సింగ్ హోం'పై దాడులు నిర్వహించిన వైద్య శాఖ అధికారులు, సదరు ఆసుపత్రిని సీజ్ చేయడంతో పాటు నిందితుడిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.


**అసలేం జరిగిందంటే..**
భద్రాచలం యూబీ రోడ్డులోని ఆయుషీ నర్సింగ్ హోంను ముత్తవరపు రాజశేఖర్ బాబు అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఇతనికి ఎటువంటి వైద్య అర్హతలు లేవని వచ్చిన సమాచారం మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (DM&HO) ఆదేశాలతో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సైదులు నేతృత్వంలో ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ రాజేష్ చంద్ర, డాక్టర్ సురేష్ కుమార్‌లతో కూడిన బృందం గత నెల 28న ఆసుపత్రిని తనిఖీ చేసింది.

**నకిలీ సర్టిఫికెట్లతో మాయాజాలం..**
తనిఖీల్లో రాజశేఖర్ బాబు సమర్పించిన మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లన్నీ నకిలీవని తేలింది. తన తల్లి మాధవి పేరు మీద ఆసుపత్రిని రిజిస్ట్రేషన్ చేయించి, తాను వైద్యుడినని నమ్మించి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు అధికారులు గుర్తించారు. కొడుకుకు అర్హత లేదని తెలిసినా తల్లి మాధవి అతడిని ప్రోత్సహించి అక్రమ వైద్యానికి సహకరించినట్లు విచారణలో వెల్లడైంది. ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమించిన ఈ ఆసుపత్రిని అధికారులు వెంటనే సీజ్ చేశారు.

**జైలుకు 'నకిలీ' డాక్టర్..**
వైద్య శాఖ ఫిర్యాదు మేరకు భద్రాచలం టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శనివారం నిందితుడు ముత్తవరపు రాజశేఖర్ బాబును అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. నిందితుడు రంగారెడ్డి జిల్లా రాగన్నగూడకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పట్టణంలో ఎవరైనా సరైన లైసెన్సులు, అర్హతలు లేకుండా క్లినిక్‌లు నడుపుతుంటే వెంటనే పోలీసులకు లేదా వైద్య శాఖకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# కాసిం శెట్టి వారి ఓణీలు ఫంక్షన్లో పాల్గొన్న సర్పంచ్ మడకం కుమారి ,ఆంధ్రయ్య ....

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 1 (డి డి 9 వార్త)**
నారాయణపురంలో సర్పంచ్ అభిమాని కాశించేట్టి శ్రీనివాసరావు ,సీత మనవరాలు అయిన ఓణీల ఫంక్షన్ లో పాల్గొని చిన్నారులను సర్పంచ్ దంపతులు దీవించినారు. వారి యోగక్షేమాలు తెలుసుకొని ఆ కుటుంబానికి సంబంధించిన విషయాలు చర్చించి కలుపుకుపోతూ గ్రామంలో సర్పంచ్ మన్ననులు పొందుతున్నారు.
సర్పంచ్ దంపతులు, అన్ని తానే ప్రజలు యోగక్షేమాలు తెలుసుకుంటూ కలిసిపోయే మనస్తత్వం ఉన్న సర్పంచ్ దంపతులు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో సవరం సుబ్బారావు, పసుపులేటి నరేష్, పెద్ద పూడి. సత్యవతి, యాదగిరి రాము, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అయ్యా ముఖ్యమంత్రి గారు ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడ

- హామీలు అమలుకు అడుగుతే కేసులు పెడతారా
- టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, మండల నాయకులు గడ్డం వీరన్న




**గుండాల ఫిబ్రవరి 1 (డిడి నైన్ వార్త.)**
ఎన్నికల వస్తున్నాయంటే బిఆర్ఎస్ నాయకులను విచారణకు పిలుస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, మండల నాయకులు గడ్డం వీరన్న అన్నారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల అనుసారం నిరసన ర్యాలీ అనంతరం మాట్లాడడం పార్టీ అగ్ర నాయకులైన హరీష్ రావు, కేటీఆర్, ఆదివారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారిని పేరుతో విచారణ చారణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తన దొంగ వైఖరిని చూపిస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికలు వస్తున్నాయంటే చాలు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను విచారణ పేరుతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చింది ప్రజలకు ఏదో మంచి చేస్తారనే తప్ప ప్రతిపక్ష నాయకులను ఇబ్బందులకు గురి చేయటం కోసం కాదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. అధికారం ప్రజలకు మంచి చేయాలి తప్ప ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం కాదని అన్నారు. ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని వారు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలనపై దృష్టి సారించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి టి రాము, యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఉప సర్పంచ్ తాటి పాపారావు, ఎస్సీ సెల్ నాయకులు నిట్ట రాములు, ఎస్టీ సెల్ నాయకులు లక్ష్మీనారాయణ, పార్టీ ముఖ్య నాయకులు జాడి ప్రభాకర్, పి.సుధాకర్ తాటి కృష్ణ, కుంజ సుధాకర్, మల్లయ్య , గంగాధరి ప్రమోద్, సతీష్, కిరణ్, ప్రశాంత్, రవి, తదితరులు పాల్గొన్నారు

# తలసేమియా బాధితులకు అండగా యువత

- రక్తదానం తో పునర్జన్మను ప్రసాదిస్తుంది -- ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి రావు

**భద్రాచలం, ఫిబ్రవరి 1 (డిడి9 వార్త)**
తలసేమియా వ్యాధితో బాధపడుతున్న రోగులకు జీవనాధారంగా నిలిచే రక్తదానం లక్ష్యంగా భద్రాచలంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ యువకుల సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి పట్టణ యువత పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నిరంతరం రక్తం అవసరమవుతుందని, ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.
సమాజానికి ఉపయోగపడే ఇలాంటి మానవతా సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు తెలిపారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన యువతకు, స్వచ్ఛంద కార్యకర్తలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# పాలన చేతగాక ప్రతిపక్షాలపై కుట్ర..

- తెలంగాణ కొట్లాడి తెచ్చిన కేసీఆర్ పై రేవంత్ సర్కార్ కక్ష సాధింపు ..
- అటకెక్కిన ఆరు గ్యారంటీలు ప్రశ్నించే ప్రతిపక్షాలకు నోటీసులు...
- రైతు బంధుకు రాం రాం యూరియా కోసం తిప్పలు...
- కేసుల పేరుతో కాలయాపన..
- మేడారం జాతర వైఫల్యాన్నీ కప్పిపుచ్చేందుకు కెసిఆర్ కు సిట్ నోటీసులు...
- సాని కొమ్మ రమేష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు.

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



పాలన చేతకాక ప్రతిపక్షాలపై కుట్రలు పన్నుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆరోపించారు. ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెలంగాణ సాధించుకున్న కేసీఆర్ పై రేవంత్ రెడ్డి కక్ష సాధింపులు చేపట్టడం తెలంగాణ సమాజాన్ని అవమానపరిచినట్లేనని ఆయన అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఆరు గ్యారెంటీ ల గురించి నిరంతరం ప్రశ్నిస్తున్నందున సిట్ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారనీ తెలిపారు. కేసుల పేరుతో కాలయాపన తప్ప ... అభివృద్ధి కనబడడం లేదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎద్దేవా చేశారు. మేడారం జాతర వైఫల్యాన్ని కప్పి పుచ్చుకున్నందు కే కెసిఆర్ కి సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి ఇబ్బంది పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, టౌన్ ప్రెసిడెంట్ చేన్న విజయ్, మస్రగాని వినయ్ కుమార్, యూత్ అధ్యక్షులు కోగిల మహేష్ , బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, కవ్వంపల్లి బాబు, సీనియర్ నాయకులు దొడ్డపల్లి రఘుపతి, ముంజల బిక్షపతి, గరిగే రఘు, గొర్రె సమ్మయ్య, అనుమల సురేష్, బైకాని ఓదెలు, లైసెట్టి రవిరామన్, కాకి పురుషోత్తం, మల్లికార్జున్, కొండి రవీందర్, కోళ్ల వెంకన్న, పైడిమల్ల గోపి, పైడిమల్ల భాస్కర్, అబ్బాపూర్ ఉప సర్పంచ్ అన్న తిరుపతి, పెట్ట మల్లికార్జున్, సోహెల్, మహేందర్, కవంపల్లి రాజు, మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# కాసులు కురిపించిన కాటాపురం రోడ్డుపనులు...!!

- ఇమ్మడిగుడెంనుంచి తాడ్వాయి దాక మట్టిపోసె,,,
- మేడారం జాతరకోచ్చె భక్తుల కోసమని తెలిపె,,,
- రోడ్డుకిరువైపుల మట్టిపోసి చదునుచేసె,,
- పనులపేరుతో నిధులు దుర్విని యెగమేనా?,,

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త జనవరి ఫిబ్రవరి 1**

భక్తులకురోడ్డుమరమ్మత్తులని చేసి మట్టిపోసి మారేడుగాయ చేసిన కాంట్రాక్టర్ ఉదంతం ఇది ప్రయణికుల కథనం ప్రకారం మేడారం జాతరకు వస్తున్న భక్తులకు రోడ్డుమెరుగ్గా ఉండాలని ఆర్ అండ్ బి అధికారులు నిశ్చయించారు, ఈక్రమంలో తాడ్వాయి నుంచి బీరెల్లిరంగాపురం వెల్లె ఈరోడ్డుకు తాడ్వాయినుంచి ఇమ్మడి గుడెం దాక రోడ్డుకు రెండువైపుల సైడుబర్మ పనుల్లొ నాణ్యతగల మట్టిపోయవలెను కాని కాంట్రాక్టర్ ఇదే అదునుగా భావించి అడవిలోని మట్టిని తీసి అక్కడక్కడ కొంచెం కొంచెం పోసివదిలేసెను బంజర ఎల్లాపురం నుంచి కిలోమీటర్ దాక అక్కడక్కడ రోడ్డుపక్కనె ఉన్నచిప్స్ జె సి పి తొ రాళ్లు పెకిలించెను డోర్ బండితో లెవలింగు చేశారు,,ఈపనులు చేసెసమయంలో సంబందిత శాఖ అధికారులు పరశీలించలేదు, పట్టించుకోలెదు, జిల్లా అధికారులంతా బి జి గా ఉండి ఈపనులవైపున దృష్టిపెట్టలేదు ఇదే అదునుగా చూసిన కాంట్రాక్టర్ సైడ్ బర్మపనుల్లొ నాణ్యతలేని మట్టిపోసె,,అక్కడిరాళ్లను తీసిచదును చేసి పనులుచేసినట్లు చూపించెను, మూడురోజులకె వాహనాల రాకపోకలకు కోట్టుకుపోయింది, పనులపేరుతో లక్షలాది రూపాయలు దుర్వినియెగం చేశారని ప్రయణికులు ఆరోపిస్తున్నారు, ఆవ్వ ఇవేం పనులొ అనిముక్కున వేలేసుకుంటున్నారు, మూడురోజుల జాతరకోసం లక్షలతొ సైడుబర్మపనులు చేసిమూడురోజుల్లోనె దులిపేసినారని విమర్సలు వస్తున్నాయి, ఈరోడ్డెపనులు కాసులు కురిపించాయనె విమర్సలు వెలువెత్తు తున్నాయి. ఈపనులు ఎంత అద్వాన్నంగా చేశారో ఆర్ అండ్ బి అధికారులు కాటాపురం రోడ్డును సందర్సించి పరశీలిస్తె తెలుస్తుందని పలుగ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు గిరిజనసంఘాలు, ఆరోపిస్తున్నాయి,

# మేడారం జాతర సక్సెస్ లో మంత్రి సీతక్క కీలకపాత్ర

- దివ్యాంగుల సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీనివాస్

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన కుంభమేళగా గావించిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నందు ఆదివాసి సంప్రదాయాలతో భక్తిశ్రద్ధలతో జనవరి 28 నుండి 31 వరకు జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ దగ్గర నుండి పర్యవేక్షణ చేస్తూ మునుపు ఎన్నడు లేని విధంగా మేడారంను అభివృద్ధి చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాతరను విజయవంతం చేసిన మన ఆడబిడ్డ సమ్మక్క సారలమ్మ ప్రతిరూపం మరియు దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క కి గౌరవ జిల్లా కలెక్టర్ దివాకర్ సార్ గారికి జిల్లా ఎస్పీ సార్ గారికి జిల్లా అధికారులకు పత్రికా మిత్రుల కు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ములుగు జిల్లా దివ్యాంగుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నము.





# ప్రజావాణి కార్యక్రమం రద్దు

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**DD9 ( ప్రతినిధి ) ఆదివారం**

జనగామకలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో.... ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

# పేదరికాన్ని గెలిచి.. స్టేట్ టీమ్‌కు ఎంపికైన భద్రాద్రి కుర్రాడు ప్రసన్న కుమార్

- హైదరాబాద్ అండర్-14 జట్టుకు ఎంపిక
- కోచ్ చరణ్ తేజ ప్రోత్సాహం.. పలువురి ప్రశంసలు

**భద్రాచలం, ఫిబ్రవరి 1 ( డిడి9 వార్త )**

కఠోర శ్రమ, పట్టుదల ఉంటే పేదరికం ప్రతిభకు అడ్డుకాదని భద్రాచలానికి చెందిన యువ క్రికెటర్ ప్రసన్న కుమార్ నిరూపించాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (HCA) ఇటీవల నిర్వహించిన అండర్14 రాష్ట్ర స్థాయి ఎంపికల్లో ప్రసన్న కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచి, స్టేట్ టీమ్‌కు ఎంపికయ్యాడు. త్వరలో వైజాగ్‌లో జరగబోయే సౌత్ ఇండియా అండర్14 టోర్నమెంట్‌లో ఇతడు తెలంగాణ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు.

**అండగా నిలిచిన 'చేతన క్రికెట్ అకాడమీ'**

ప్రసన్న కుమార్ ఆర్థికంగా ఎంతో వెనుకబడిన కుటుంబం నుండి వచ్చినప్పటికీ, అతనిలోని క్రీడా నైపుణ్యాన్ని భద్రాచలంలోని 'చేతన క్రికెట్ అకాడమీ' ప్రధాన కోచ్ చరణ్ తేజ గుర్తించారు. ప్రసన్న ఆర్థిక ఇబ్బందులను గమనించిన చరణ్ తేజ, అతనికి అకాడమీలో ఉచిత కోచింగ్‌తో పాటు వసతి కల్పించారు. అంతేకాకుండా, సొంత ఖర్చులతో ఖరీదైన క్రికెట్ కిట్, క్రీడా పరికరాలను సమకూర్చి ప్రోత్సహించారు. కోచ్ అందించిన ప్రోత్సాహం, శిక్షణ వల్లే ప్రసన్న కుమార్ నేడు రాష్ట్ర స్థాయి జట్టులో చోటు సంపాదించుకోగలిగాడు.

ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ సాధించిన విజయం పట్ల పట్టణ ప్రముఖులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద క్రీడాకారుడిని అక్కున చేర్చుకుని స్టేట్ ప్లేయర్‌గా తీర్చిదిద్దిన కోచ్ చరణ్ తేజపై పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.





## పినబోయిన ప్రియాంక కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**గుండాల ఫిబ్రవరి 1 (డి డి 9 వార్త).**

గుండాల మండల కేంద్రానికి చెందిన పినబోయిన సుభాష్ చంద్రబోస్ గారి కుమార్తె అనారోగ్యం తో మరణించిన విషయం తెలుసుకొని, వారి దశ దిన కార్యక్రమాల సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు పిఎస్ఆర్ పివిఆర్ యువసేన గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 50కేజీ ల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ ఊకే బుచ్చయ్య గుండాల మండల నాయకులు వాంకుడోత్ బీకోజీ వాంకుడోత్ రమేష్, ఎస్.కె వాజీద్, ఎస్.కె ఇస్రార్, పల్లపు రాజేష్ గడ్డం రాజేష్, నూనావత్ రవి, నూనావత్ నరసింహ బానోత్ నరేందర్, గోవిందా బుచ్చిబాబు, సోషల్ మీడియా నాయకులు మండలోజు కిరణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబోతు రాంబాబు చేసిన వ్యాఖ్యలు వింటే సభ్యసమాజం సిగ్గుతో తలదించుకుంటుంది

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 2:**

ఇలాంటి నికృష్టపు నీచులను చంద్ర బాబు కఠినంగా శిక్షించాలి. ఆంధ్ర ప్రదేశ్ లో రాంబాబు అనే వ్యక్తి ఒక మాజీ మంత్రి అయినటువంటి వ్యక్తి మాట్లాడే మాటలేనా ఇటువంటి మూర్ఖులకు తగిన గుణపాఠం చెప్పక పోతే ప్రజాస్వామ్య వ్యవస్థ అంధకారం అవుతుంది!! శవ రాజకీయాల పునాదులపై పుట్టిన పార్టీకి ఆ పార్టీ నాయకులకు ఇటువంటి మాటలు తప్ప మంచి మాటలు వస్తాయనుకోవటం హాస్యాస్పదం. ప్రజా జీవితం లో ఉన్న వ్యక్తులే ఇలాంటి మాటలు మాట్లాడితే సామాన్య ప్రజలకు సైతం కోపం కట్టలు తెంచుకుని తగిన బుద్ధి చెప్పడం ఖాయం, ఆ పార్టీ అధినేత జగన్ కు కూడా ఒక్కటే చెప్తున్నాం ఇది జంగిల్ రాజ్యమే ఐతే నీలాంటి వాళ్లు జనం లో తిరగను కూడా తిరుగవు. ఖబడ్దార్ జగన్ & కొ, బాబాయ్ నీ చంపి ఆ చావును అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన మీకు జనం కర్రు కాల్చి వాత పెట్టి 11 కు పరిమితం చేసినా సిగ్గు రాకపోగా నోరు ఉంది కదా అని ఎలా పడితే అలా మాట్లాడితే సామాన్య ప్రజలే నాలుక కోస్తారు జాగ్రత్త అని ఆదివారం గోదావరిఖనిలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు కార్పొరేషన్ అధ్యక్షుడు, కొండే శ్రీనివాస్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, సుందిళ్ల స్వామి, బేక్కం వీరేందర్ రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి, కామెర రాజబాబు ఎస్సీ సెల్ మండలం మాజీ అధ్యక్షులు, జనగాం కుమార్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మాజీ మెంబర్, పాల్గొన్నారు.



## సిట్ విచారణ రాజకీయ కుట్ర – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం

**జనగామ ఫిబ్రవరి 1(డిడి 9 వార్త)**

సిట్ విచారణ పేరుతో రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపు జరుగుతోందని ఆరోపిస్తూ BRS నాయకులు తీవ్ర నిరసనకు దిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఈ విచారణ కొనసాగుతోందని ఆరోపించిన వారు, దీనిని ప్రజలను మభ్యపెట్టే రాజకీయ కుట్రగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో జనగామ జిల్లాలో రఘునాతపల్లి, జనగామ లింగాల ఘనపూర్, పాలకుర్తి, బచ్చన్నపేట, మండలలో ప్రధాన కూడలిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా brs నిరసనకారులు నినాదాలు చేస్తూ, కెసిఆర్ పై సిట్ విచారణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ని రాజకీయ ఎదురుకోలేక ప్రత్యర్థులను భయపెట్టేందుకే సిట్‌ను ఉపయోగిస్తున్నారని వారు ఆరోపించారు. నిరసన తీవ్రత పెరగడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. దిష్టిబొమ్మ దగ్ధం సందర్భంగా కొంత ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఇలాంటి రాజకీయ వేధింపులను ప్రభుత్వం మానుకోవాలని, లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నిరసనకారులు హెచ్చరించారు. కార్యక్రమంలో వై, కుమార్ గౌడ్, బొల్లం అజయ్, ముసిపట్ల విజయ్, గూడ కిరణ్, దావరీ యాకయ్య, బొంగు ఐలయ్య, బాలమైన శ్రీనివాస్, కడారి సురేష్, మినుముల శ్రీనివాస్ రెడ్డి, కొర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో బిఆర్ఎస్ రాస్తారోకో

- కేసీఆర్‌పై కాంగ్రెస్ కక్ష సాధింపుపై నిరసన



**డిడి9 వార్త ఫిబ్రవరి1 ఖమ్మం బ్యూరో(-కారేపల్లి):**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణాలకు తెగించి ఉద్యమించి స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం, ఇల్లందు ప్రధాన రహదారి కారేపల్లి క్రాస్ రోడ్‌లో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోతో కారేపల్లి క్రాస్ రోడ్‌లో మూడు వైపుల వాహనాలు భారీగా నిలిచాయి. రాస్తారోకో వద్దకు ఎస్సై బైరు గోపి వచ్చి బిఆర్ఎస్ నాయకులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు. ఈసందర్బంగా వైరా ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకిచ్చి హామీలు అమలు చేయాని కాంగ్రెస్, ప్రతిపక్షనాయకులపై కక్షసాధింపుకు పాల్పడుతుందన్నారు. రైతులకు యూరియా సరఫరాలో కాంగ్రెస్ విఫలమైందని, రైతు భరోసా, రుణమాఫీ ఊసు ఎత్తటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిన తరుణంలో ప్రజల దృష్టిని మరలించే కుట్రలో భాగంగా కేసీఆర్‌ను సిట్ విచారణకు నోటీసులు జారీ చేసిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికలలో దొడ్డిదారిన గెలవటానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం బిఆర్ఎస్ క్యాడర్‌ను భయభ్రంతులకు గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చేప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, కొత్తతండా సర్పంచ్ దారావత్ మంగీలాల్, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, బానోత్ రాందాస్, జర్పుల హచ్చు, బానోత్ శంకర్, బానోత్ మోహన్, దొంకెన రవీందర్, మణికొండ నాగేశ్వరరావు, పాలిక వీరస్వామి, మాలోతు పడిత్యా, తాతా ఉపేందర్, గుగులోతు రవి, బట్టు శ్రీను, బానోతు రాంపండు, షేక్ కాజా, షేక్ సైజ్ జాన్, మంగ్య, పురం అంజయ్య, దొంతు దాస్, సురభి సాగర్, రేఖ ప్రసాద్, షేక్ పాషా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది భవనంలో TRRS అధ్వర్యంలో శ్రీ మడేలేశ్వర స్వామికి పూజలు చేసిన TRRS నాయకులు

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

**జనగామ ఫిబ్రవరి 1 (డిడి 9 వార్త)**

హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో 122026 ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సిములు, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలాస సాయి కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి చౌలపల్లి ఆనంద్, నెల్లుట్ల వెంకన్న హాజరై రజక కులదైవం ఐన శ్రీశ్రీశ్రీ మడివాల మాచిదేవుని చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు.

దేశంలోని ప్రతి రజక కులస్తుల ఇంట్లో దేవుని గదిలో శ్రీ మడివాల మాచిదేవుని ఫోటో పెట్టి పూజించాలని గోపి రజక కులస్తులను కోరారు.

రజక కులస్తులపై ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో, విద్యాబుద్ధులు ప్రసాదించేలా దీవించాలని పొలాస సాయి కుమార్ దేవుడిని వేడుకున్నారు.



# మేడారం మహాజాతర దిగ్విజయం!!

- చరిత్రాత్మక విజయానికి ప్రతి ఒక్కరి సేవ అమూల్యం
- మంత్రి సీతక్క

**ఏటూరునాగారం క్రైం, ఫిబ్రవరి 01,(డిడి9 వార్త )**

మేడారం మహాజాతర ఈసారి అపూర్వ వైభవంతో, అద్భుత విజయంతో ముగిసిందని శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క అన్నారు. జాతర ముగిసిన ఐదవ రోజున మేడారం హరితా హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పాల్గొని జాతర నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈసారి మేడారం జాతరకు అంచనాలను మించి, చెప్పలేనంతగా కోట్లాదిమంది భక్తులు తరలివచ్చారని తెలిపారు. భక్తుల ఆరాధన, మొక్కుల సందడి, తల్లులపై అచంచల విశ్వాసం మేడారం అడవులను భక్తిసంద్రంగా మార్చిందన్నారు.

ప్రపంచానికే మార్గదర్శకంగా గద్దెల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టిందని చెప్పారు.

**మాస్టర్ ప్లాన్ ఆధారంగా గద్దెలను విస్తరించి...**

గిరిజన సంప్రదాయ వైభవం, సంస్కృతి పరిమళం ఉట్టిపడేలా నిర్మాణాలు చేపట్టడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని పేర్కొన్నారు. ఇవి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేలా మేడారం కీర్తిని మరింత విస్తరింపజేస్తాయని అన్నారు. అధికార యంత్రాంగం సేవలు మరువలేనివి ఈ మహాజాతర విజయానికి కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ, పోలీసు శాఖ, ఇతర అన్ని శాఖల అధికారులు అహర్నిశలు శ్రమించారని మంత్రి ప్రశంసించారు. ప్రతిఒక్కరి కృషి మేడారం దిగ్విజయానికి పునాదిగా నిలిచిందన్నారు.

మీడియా సోదరుల పాత్ర ప్రశంసనీయం చలి, కష్టం, నిరంతర సేవను తట్టుకుని మీడియా సోదరులు మేడారం మహాజాతర విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పారని తెలిపారు. వారి అంకితభావం మరువలేనిదని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. భక్తుల సౌకర్యాలపై మరింత దృష్టి అవసరం జాతర ముగిసినా భక్తుల రాక ఇంకా కొనసాగుతున్నందున... ఆర్టీసీ బస్సు సర్వీసులు తిరుగు పండుగ వరకు కొనసాగిస్తే రవాణా మరింత సులభమవుతుందని సూచించారు. జాతర పరిసరాల్లో పరిశుభ్రత, సౌకర్యాలు, సేవలు ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అభివృద్ధి పనులతో మేడారం జాతర విశిష్టత మరింత పెరిగిందని చెప్పా





# ఆదర్శ టైలరింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక...

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 1(డి డి9 వార్త)**

అశ్వరావుపేట సంత మార్కెట్ నందు ఈరోజు కొత్త కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశం గౌరవ అధ్యక్షులుగా పచ్చ. సత్యనారాయణ టైలరింగ్ వర్కర్ యూనియన్ పడుతున్న కష్టాలు ఇబ్బందుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. వివిధ రకాల గార్మెంట్లు వచ్చిన తర్వాత టైలర్స్‌కి కష్టాలు మొదలైనవి అని వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వివిధ రకాలగా ఆదుకోవాలని ఆయన తెలిపారు.

నూతన కమిటీగా అశ్వరావుపేట నూతన అధ్యక్షుడిగా ఈదర.సర్వేశ్వర రావు, ఉపాధ్యక్షుడిగా కొనకళ్ళ శ్రీనివాస రావు, సెక్రటరీగా పాత్రుని అప్పారావు, కోశాధికారిగా ఆదికర్ల. నాగరాజు, ప్రచార కార్యదర్శిగా నోముల, రామకృష్ణ, మహిళా మెంబర్స్ ఎండి నస్రత్ నూరి, గుర్రాల స్వప్నం ఎస్కే మై భూమి ఎస్కే వలీమా గార్లను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో సీనియర్ టైలరింగ్ నాయకులు జి సమ్మయ్య, ఆర్. చింతయ్య, వేముల భగవన్నారాయణ, తాడేపల్లి. సిద్ధు, ఆరేపల్లి సాంబశివరావు, ఎస్.కె మౌలాలి, కోన శ్రీనివాస్ మొదలైన వారు పాల్గొన్నారు



# సమ్మిళిత బడ్జెట్ - డా. చింత ఎల్లస్వామి

- అసిస్టెంట్ ప్రొఫెసర్
- సమ్మక-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ములుగు

**జనగామ ఫిబ్రవరి 1 (డిడి 9వార్త)**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ వికసిత భారత్ 2047 దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టినట్లు కనబడుతోంది యువ బడ్జెట్ గా ఉద్యోగ అవకాశాలు పెంచడానికి ఎక్కువ నిధులు కేటాయించడం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం కోసం రవాణా రంగానికి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించడం, వ్యవసాయం అనుబంధ రంగాలకు, విద్యాశాఖకు, ఆరోగ్య రంగానికి, ఐటీ రంగానికి తదితర రంగాలకు ఊతమిచ్చే విధంగా ఎక్కువ నిధులు కేటాయించడం అనేది జరిగింది. పన్నుల స్లాబ్ లో ఎలాంటి మార్పులు చేయకపోవడం ద్వారా సామాన్యులకు ఊపిరినిచ్చే విధంగా ఈ నిర్ణయం ఉంది. ఉన్నత విద్యను అభ్యసించే బాలికల కోసం ప్రభుత్వం ప్రతి జిల్లాలో ప్రత్యేక హాస్టళ్లను ఏర్పాటు చేయనుంది. ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ చదివే విద్యార్థినుల కోసం వీటిని నిర్మిస్తారు. లాంగ్ టైం ప్రిపరేషన్, ల్యాబ్ సమయాల్లో బాలికలకు సురక్షితమైన వసతి కల్పించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. వీటిని వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ లేదా ప్రత్యక్ష మూలధన మద్దతుతో నిర్మిస్తారు. దీనివల్ల గ్రామీణ తల్లిదండ్రులు తమ కుమార్తెలను నగరాలకు పంపి చదివించడం మరింత సులభతరం అవుతుంది. ఒకవైపు రెవెన్యూను పెంచుకుంటూనే మన దేశం వేరే దేశాలపై ఆధారపడకుండా భవిష్యత్తులో మన దేశం ఆత్మ నిర్భర భారత్ వికసిది భారత్ దిశగా ఈ బడ్జెట్ ఉంది.

**'షీ మార్ట్స్ '**

స్వయం సహాయక బృందాల ద్వారా ఉత్పత్తులను తయారు చేసే మహిళల కోసం "షీ మార్ట్స్" (స్వయం సహాయ వ్యవస్థాపక మార్ట్స్) ప్రారంభించనున్నారు. ఇవి క్లస్టర్ స్థాయి సమాఖ్యలలో కమ్యూనిటీ యాజమాన్యంలోని రిటైల్ అవుట్లెట్లుగా పనిచేస్తాయి. మహిళలు కేవలం రుణాలు తీసుకునే స్థాయి నుంచి సొంత వ్యాపార యజమానులుగా ఎదగడానికి ఇది దోహదపడుతుంది. మహిళలకు సులభంగా ఫైనాన్సింగ్, వృద్ధి అవకాశాలను కల్పించేందుకు ప్రత్యేకంగా 'షీమార్క్' బ్యాడ్జ్ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.ఈ బడ్జెట్‌లో కస్టమ్స్ డ్యూటీ మినహాయింపులు, విధాన పరమైన సడలింపుల కారణంగా కింది వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. వ్యక్తిగత వినియోగం కోసం దిగుమతి చేసుకునే వస్తువులు, క్యాన్సర్ రోగులకు ఉపయోగించే 17 కీలక ఔషధాలు, అరుదైన వ్యాధుల చికిత్సకు అవసరమైన మందులు, ప్రత్యేక ఆహారం,లెదర్ ఉత్పత్తులు, ముఖ్యంగా పాదరక్షలు,టెక్స్టైల్ దుస్తులు,సీఫుడ్ ఉత్పత్తులు విదేశీ టూర్ ప్యాకేజీలు కొన్ని పన్ను మార్పులు, కఠిన నిబంధనల కారణంగా ఈ అంశాలు ఖరీదు కావచ్చు ఆల్కహాల్,సిగరెట్లు మొదలైన వస్తువుల పై ధరలు పెరిగే అవకాశం ఉంది అని చింత ఎల్లాస్వామి తెలియజేయడం జరిగింది.





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం – మండేలగూడెం


**జనగామ ఫిబ్రవరి 1 (డిడి 9 వార్త)**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. 2007 2008 బ్యాచ్ జిల్లా పరిషత్ సీకండరీ పాఠశాల మండేలగూడెంలో విద్య అబ్యాసం చేశారు వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరై తమ విద్యాభ్యాస కాలంలోని మధుర జ్ఞాపకాలను తలచుకున్నారు.

ఈ సందర్భంగా పాత స్నేహాలు, అనుబంధాలు మళ్లీ పునరుజ్జీవం కావడంతో కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ సాగింది. గురువుల బోధనలు, కళాశాల రోజులు గుర్తు చేసుకుంటూ భావోద్వేగ క్షణాలు ఆవిష్కృతమయ్యాయి . గురువులను సత్కరించి, వారి సేవలను కొనియాడారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ తమ గ్రామంలో చదివే విద్యార్థుల భవిష్యత్తు కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టాలని, ఇటువంటి సమావేశాలు నిరంతరం కొనసాగాలని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల మధ్య ఐక్యతను మరింత బలపరిచిందని, మరిచిపోలేని అనుభూతిని అందించిందని తెలిపారు. ఇకార్యక్రమంలో హాజరు అయినా ఉపధ్యాయులు కాసార్ల పరుశరాములు, చిదురాల నాగరాజు, రమేష్, గుజ్జుల అనిత ప్రతిభ, మరియు విదర్థినీలు& విద్యార్థులు పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం

- -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

**డిడి9 వార్త ఫిబ్రవరి1 ఖమ్మం బ్యూ-రో(కారేపల్లి):**

మండల పరిధిలోని భీక్య తండా గ్రామంలో కొలువుదీరిన శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. అదేవిధంగా మాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త అజ్మీర కృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గూగులోత్ కృష్ణవేణి వీరు నాయక్, దండు ప్రవీణ్, ఉప సర్పంచ్ లాలు నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ విజయ్, జరుపల ప్రసాద్, గుగులొత్ హారు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

- **సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి**
- **ఉసిరికాయలపల్లిలో రక్తదానం శిబిరం**

**డిడి9 వార్త ఫిబ్రవరి1 ఖమ్మం బ్యూ-రో(కారేపల్లి) :**

ఆపదలో ఉన్న వారికి రక్తం ఇవ్వటం ద్వారా ప్రాణాలు కాపాడిన వారు అవుతారని కారేపల్లి మండల ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మిరాజు అన్నారు. ఆదివారం ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణంలో తలసేమియావ్యాధి గ్రస్తులకు సర్పంచ్ వరలక్ష్మిరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గ్రస్తులకు నిత్యం రక్తం ఎక్కించటం అవసరమన్నారు. వారికి ఆరోగ్యవంతులైన వారు రక్తం దానం చేయటం ద్వారా వ్యాధిగ్రస్తుల జీవితాన్ని పెంచి ప్రాణదాతలు అవుతారన్నారు. ఉసిరికాయలపల్లి పంచాయతీలో అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ ప్రజల అభిష్టాం మేరకు ప్రజారంజక పాలన అందిస్తామన్నారు.



# బిఆర్ఎస్ పార్టీఅశ్వరావుపేట మున్సిపాలిటీలో హోరాహోరీగా ప్రచారం...

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 1 (డిడి9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 4,15,18 వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ,తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులు జిల్లా.శ్రీదేవి, ఆరేపల్లి.సౌజన్య, శెట్టిపల్లి.రఘురాం గెలుపు కొరకై చిన్నం శెట్టి బజార్ లో డోర్ టూ డోర్ ప్రచారంలో శెట్టిపల్లి రఘురాం మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే వార్డులో వివిధ రకాల సమస్యలను పరిష్కరించి వాటి సాధక బాధకులను దగ్గరుండి చూసుకొని మీ అందరికీ తలలో నాలికై ఉంటానని వార్డులో ఉన్న పారిశుధ్య సమస్యలు డ్రైనేజీ సమస్య వీధిలైట్ల సమస్యలు అన్ని తానే చూసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు జూపల్లి పద్మజా రమణారావు, మాజీ ఎంపీపీ శ్రీరామ్ మూర్తి, సంకా ప్రసాదు, కాసాని చంద్రమోహన్, మోటూరి.మోహన్, రాజా రమేష్ మరియు వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భద్రాద్రిలో కనువిందుగా గోదావరి నదీ హారతి

- **మాఘ పూర్ణిమ సందర్భంగా వైభవంగా నదీ పూజలు**
- **పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాచలం, ఫిబ్రవరి 01 (డిడి9 వార్త)**

దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి గాంచిన భద్రాచలంలోని గోదావరి తీరం ఆదివారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. మాఘ (వ్యాస) పూర్ణిమను పురస్కరించుకుని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'గోదావరి నదీ హారతి' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల జయజయ ధ్వానాలు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోదావరి మాతకు విశేష పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రామనామ స్మరణతో మారుమోగిన తీరం సాయంత్రం 5 గంటలకు చిన్నారుల భజన కార్యక్రమాలు, భక్తి గీతాలతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం పురోహిత సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్ నేతృత్వంలో అర్చక స్వాములు గోదావరి హారతి విశేషాలను భక్తులకు వివరించారు. గణపతి పూజతో ప్రారంభించి, 108 ప్రమిదలతో 'జైశ్రీరామ్' అలంకారంలో నిర్వహించిన దీపోత్సవం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసిన అనంతరం, శ్రీరామ అష్టోత్తర పఠనంతో భక్తుల చేత 108 సార్లు రామనామ జపం చేయించారు.

**లోక కళ్యాణార్థం మహా హారతి**

ముందుగా సీతారామచంద్రస్వామి వారికి 12 సార్లు, ఆ తర్వాత గోదావరి మాతకు 21 సార్లు వివిధ రకాల హారతులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారంః నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పునీతులు కావాలని కోరారు. దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఈ నదీ హారతి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

**ప్రసాద వితరణ - ప్రముఖుల రాక**

ఈ వేడుకలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి మనీషా రాహుల్, భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణ, దేవస్థానం డీఈ రవీందర్, ఈవో శ్రీనివాసరావు, తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం దాతల సహకారంతో భక్తులకు పులిహోర, శనగలు ప్రసాదంగా పంపిణీ చేశారు. పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్, కృష్ణమాచార్య తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.





# వీరభద్ర స్వామికి నంది వారి వితరణ

**చర్ల, ఫిబ్రవరి 01 (డిడి 9 వార్త)**

చర్ల మండలంలో తేగడ గ్రామంలో గల వీరభద్ర స్వామి ఆలయానికి లక్ష రూపాయల విలువైన టెంట్ సామాన్లను కీర్తిశేషులు నంది నాగభూషణం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, కుమారులు, కుమార్తె కలిసి ఆదివారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం, తేగడ కు లక్ష రూపాయల విలువైన టెంట్ సామాన్లు గ్యాస్ స్టవ్, వంట పాత్రలు, కుర్చీలు, బెంచీలు తదితరాలను వితరణగా అందజేశారు. ఈ విరాళం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం సేవా కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడనుందని ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చక నిర్వాహకులు యల్లమందల శ్రావణ్ కుమార్ ఆలయం తరపున దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. స్వామివారి పట్ల ఉన్న అపారమైన భక్తి, ప్రేమాభిమానాలతో, స్వామివారికి సేవ చేయాలనే భావనతో ఈ దానాన్ని సమర్పించడం ఎంతో ఆదర్శప్రాయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యల్లమందల శ్రావణ్ కుమార్, యల్లమందల భాను ప్రకాష్ లు పాల్గొన్నారు.



# ఉమ్మగాని ప్రమోద్ రచించిన హీలింగ్ రూట్స్ పుస్తకావిష్కరణ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో బయ్యారం,ఫిబ్రవరి 1:**

బయ్యారం మండల కేంద్రానికి చెందిన శ్రీ చైతన్య కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమ్మగాని ప్రమోద్ కుమార్ ఔషధ మొక్కల సమగ్ర సమాచారంతో రచించిన హీలింగ్ రూట్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ఆదివారం వారు తెలిపారు.ప్రకృతి వైద్య రంగంలో విశేష ప్రాముఖ్యత కలిగిన ఈ పుస్తకాన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థల అగ్ర నాయకత్వం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య చేతులమీదుగా పుస్తకావిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనల పట్ల మన భారతీయ మూలికా సంపద పట్ల విద్యాసంస్థకు ఉన్న అంకితభావానికి ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచిందని, తరగతి గదులకు పరిమితం కాకుండా, పరిశోధనలను,విజ్ఞానాన్ని ప్రోత్సహించడంలో శ్రీ చైతన్య కుటుంబం చూపుతున్న నిరంతర మద్దతుకు నిదర్శనమని ఆయన అన్నారు.ప్రస్తుత సొసైటీ లో ఔషధ మొక్కలకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని,ఇటువంటి గొప్ప పుస్తకాన్ని రచించిన ప్రమోద్ కుమార్ ను చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, సంస్థ ప్రతినిధులు, ప్రిన్సిపాల్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రతినిధులైన వర్మ,బ్రహ్మం ,ప్రకాష్,గోపాలకృష్ణ,రత్నాకర్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇస్తే తెలంగాణ ఆత్మ గౌరవం అంటూ లబోదిబోమంటున్నారు

- **చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎంపీ**
- **పింకీలకు నా సూటి ప్రశ్న**
- **ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్ కు నోటీసులు ఇస్తే**

**జనగామ ఫిబ్రవరి 1(డిడి 9 వార్త)**

గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ కోసం ఇజ్రాయిల్ నుంచి పరికరాలు కొనుగోలు చేస్తారా స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్రాంచ్ లో సీసీ కెమెరాలు బంద్ చేసి పరికరాలు, ఫైల్స్ ధ్వంసం చేసి మూసీ నదిలో,వికారాబాద్ అడవుల్లో పడేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో BRS నాయకులు చెప్పాలి

మీరు ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎవరిని ఎదగకుండా చేద్దామనే కుట్ర చేశారు

ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు చేరిపివేసి ఇప్పుడు తెలంగాణ ఆత్మ గౌరవం గుర్తుకు వస్తుందా

కేసీఆర్ హయాంలో తెలంగాణ పౌర హక్కులు హరించబడ్డాయి

ప్రతిపక్ష నాయకులు,అధికారులు, స్వంత బిడ్డ,అల్లుడి ఫోన్ ట్యాప్ చేశారు

తెలంగాణలో అరాచక పాలన చేశారని కవిత చెప్పారు

టిఆర్ఎస్ పేరులో తెలంగాణ అనే పదాన్ని తీసివేసి బిఆర్ఎస్ అని పెట్టినప్పుడు తెలంగాణ ఆత్మగౌరవం ఎక్కడికి పోయింది

తెలంగాణ ప్రజలకు ముళ్ళు గుచ్చుకుంటే పంటితో తీస్తా అని కేసీఆర్ చెప్పారు

తెలంగాణ అమరవీరులను విస్మరించినప్పుడు కేసీఆర్ కు తెలంగాణ ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా ...?

గద్దర్ ను నీ గేటు దగ్గర ఆపునప్పుడు ఆత్మ గౌరవం ఎటు పోయింది

తెలంగాణ జెఎసి చైర్మన్ కోదండరాం ను అర్ధ రాత్రి తలుపులు బద్దలు కొట్టి తీసుకువెళ్లినప్పుడు ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా..?

మహమూద్ అలీ హోంమంత్రిగా ఉంటే ప్రగతి భవన్ గేటు బయట నుంచి వెనక్కి పంపలేదా...?

బీసీ బిడ్డ ఈటెల రాజేందర్ ను మానసికంగా క్షోభ పెట్టలేదా...?మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేశారు కదా...?

ఉచిత బస్సుల విషయంలో మహిళలను కించపరిచే విధంగా కేటీఆర్ మాట్లాడినప్పుడు ఆత్మ గౌరవం ఎటు పోయింది

ఎప్పటికి మేమే అధికారంలో ఉంటాము.ఫోన్ ట్యాపింగ్ లు చేస్తాము అని విర్రవీగారు

ఆడ బిడ్డల తల్లులు వచ్చి మా బిడ్డల భవిష్యత్ ఏంటి అని అడిగితే మా కోసం కన్నారా అని అన్నప్పుడు కేటీఆర్ కు ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా...?



నిరసనల పేరుతో తెలంగాణ ప్రజల ముందు డ్రామాలు చేస్తున్నారు

తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ను తరిమి కొట్టి ఆత్మ గౌరవాన్ని కాపాడారు

దళితులను ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ మోసం చేయలేదా...?

**కేసీఆర్ తెలంగాణ జాతిపిత కాదు**

తెలంగాణ రాగానే తన కుటుంబంలో ఐదుగురికి కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చారు

ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేశారు

నీళ్లు,నిధులు,నియామకాల పేరుతో తెలంగాణను దోచుకున్నారు

ఫోన్ ట్యాపింగ్ సీఎంకు తెలియకుండా జరగదు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రభాకర్ రావు ఎందుకు పారిపోయారు

బిఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం తెలంగాణ ప్రజలకు తెలుసు

డ్రామారావు,అగ్గిపెట్టె డ్రామాలు బంద్ చేయాలి

కేసీఆర్ రాయలసీమ వెళ్లి రతనాల సీమను చేస్తాను అన్నప్పుడు తెలంగాణ ఆత్మ గౌరవం ఎటు పోయింది

సిట్ కు సకరించండి,తప్పు చేస్తే శిక్ష అనుభవించండిచామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎంపీ



# అడవుల నరికివేత వెనుక ఫారెస్ట్ అధికారులేనా?

- **ఇసుక ర్యాంప్‌ల కోసం అడవుల త్యాగం చేశారా.?**
- **అనుమతుల్లేని చెట్ల కొట్టివేతపై రేణుక అక్షర మండలి ఆగ్రహం**
- **ఫారెస్ట్ యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలి..**
- **లేకపోతే ఫారెస్ట్ కార్యాలయం ముట్టడిస్తాం..**

**మణుగూరు, ఫిబ్రవరి 1, డిడి9 వార్త**

మణుగూరు ప్రాంతంలోని అటవీ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా భారీ ఎత్తున చెట్ల నరికివేత జరుగుతుండటంపై రేణుక అక్షర మహిళా మండలి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అక్రమాల వెనుక ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం, మరి కొందరి ప్రత్యక్ష భాగస్వామ్యం ఉందని మండలి ఆరోపించింది. ఇసుక ర్యాంప్‌ల ఏర్పాటుకు బినామీలతో చేతులు కలిపి, ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండానే దట్టమైన అడవుల్లో రహదారులు తీసి వేలాది చెట్లను తొలగించడం ఘోర నేరమని మండలి నాయకులు పేర్కొన్నారు. అడవుల సంరక్షణ బాధ్యత వహించాల్సిన అధికారులే చట్టాలను ఉల్లంఘించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ వ్యవహారంలో ఎవరు అనుమతులు ఇచ్చారు, ఏ అధికారుల సంతకాలు ఉన్నాయి అనే అంశాలపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టెండరింగ్ ప్రక్రియ లేకుండానే చెట్ల నరికివేత జరగడం వెనుక భారీ అవినీతి ఉందని మండలి ఆరోపించింది. అక్రమాలకు పాల్పడిన ఫారెస్ట్ అధికారులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. సంబంధిత అధికారులు స్పందించకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించింది. అడవుల రక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని మండలి స్పష్టం చేసింది.



# ఉత్తమ సేవలకు గుంపెళ్ళ గూడెం జవాన్‌కు అవార్డు

**డిడి9 వార్త ఫిబ్రవరి1 ఖమ్మం బ్యూరో(కారేపల్లి):**

దేశ సరిహద్దులో ప్రజల భద్రతకు ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న సశస్త్ర సీమాబల్(ఎస్ఎస్‌బీ) జవాన్ గా పని చేస్తున్న కారేపల్లి మండలం గుంపెళ్ళగూడెంకు చెందిన దారావత్ వీరు అవార్డును అధికారుల చేతుల మీద అందుకున్నారు. వీధి నిర్వహణలో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అందించిన నిష్ఠావంతమైన సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రం, ప్రత్యేక పురస్కారంను ఆర్మీ అధికారులు అందజేశారు. ఈసందర్భంగా గుంపెళ్లగూడెంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎస్ఎస్‌బీ జవాన్ దారావత్ వీరు సేవలను సర్పంచ్ గుగులోత్ కృష్ణ వేణి వీరునాయక్ కొనియాడారు. దేశరక్షణలో గుంపెళ్ళగూడెంకు చెందిన యువకులు ఎందరో భాగస్వాములుగా ఉన్నారని వారిత్యాగాలు వెలకట్టలేనివని, వారు గ్రామానికి గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉద్యోగ సంఘ ప్రతినిధులు గుగులోత్ శంకర్, బానోత్ వీరన్న, బానోత్ రమేష్ (ఆర్మీ) గ్రామ పెద్దలు గుగులోత్ వీరబాబు, లకావత్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లోడు గాడీలు ఢీ

**చర్ల, ఫిబ్రవరి 01 (డిడి 9 వార్త )**

చర్ల మండలం సుబ్బంపేట పంచాయతీ పరిధిలోని కొయ్యూరు సమీపంలో గొల్లగూడెం వద్ద ఇసుక లోడుతో వస్తున్న లారీలు ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. ఆదివారం మధ్యాహ్నం సుబ్బంపేట ఇసుక రీచ్ నుండి ఇసుక లోడ్ చేసుకుని చర్ల వైపుగా బయలుదేరిన లారీల అతివేగం కారణంగా ముందున్న ఇసుక లారీని దాటించే క్రమంలో లారీ బ్రేకులు ఫెయిలవడంతో అదుపుతప్పి వెనుక వస్తున్న లారీ ముందున్న లారీని ఢీకొట్టి రోడ్డు చివరకు వెళ్లి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం నుజ్జునుజ్జు అయిపోగా ఆ ప్రమాదాన్ని ప్రత్యక్షంగా చూసిన వారందరు ఒక్కసారిగా హడలిపోయారు. ఈ ప్రమాదంలో భరత్ అనే డ్రైవర్ ఎడమ చేయి స్టీరింగ్ కు అద్దానికి మధ్యలో నలిగి స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. వెంటనే అంబులెన్స్ లో ఆ వ్యక్తిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలికి పక్కనే పెద్ద లోయ ఉండడం వలన అక్కడ ఉన్న వారందరూ భయభ్రాంతులకు లోనయ్యారు. ఈ క్రమంలో పెద్ద ప్రమాదమేమి జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.





## కేసీఆర్ సిట్ విచారణకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ మండల వ్యాప్తంగా ఆందోళనలు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో బయ్యారం,ఫిబ్రవరి 1.**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆదివారం సిట్ అధికారులు విచారించనున్నా నేపథ్యంలో మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆందోళనలకు పిలుపునిచ్చారు. రేవంత్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్‌ను వేధిస్తోందని ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ట్యాపింగ్ పేరుతో కట్టుకథలు సృష్టించి,సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ మండల నాయకురాలు కల్పన సునీల్ నాయక్ అన్నారు..నిరసనల్లో భాగంగా మండలంలో పలు గ్రామపంచాయతీల్లో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్బంగా కల్పన సునీల్ నాయక్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు.కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ,కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఈ విచారణ అని కల్పన సునీల్ నాయక్ మండిపడ్డారు.ఈ నీరసనల్లో రచ్చ చంద్రమౌళి,నీలారపు సంపత్ యాదవ్,కీర్తి ఉదయ్,కంబాల లెనిన్,దావ శ్రీకాంత్, శోభన్, చందా సందీప్,రేఖ యాకయ్య,జెర్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కె సి ఆర్ పై సిట్ వేధింపులు..

- **మణుగూరు లో బి ఆర్ ఎస్ నిరసన..**
- **ప్రజాస్వామ్యయుతంగా చేస్తున్న నిరసనకు అడ్డంకులు..**
- **ధర్నా చేసే హక్కు మాకు లేదా ---రేగా కాంతారావు.**

**మణుగూరు. ఫిబ్రవరి 1 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై సిట్ విచారణ పేరుతో వేదింపులకు గురి చేయడాన్ని నిరసిస్తూ.. ఆదివారం నాడు మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే సిట్ విచారణ కొనసాగుతుందని వారు ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజల దృష్టి మరల్చేందుకే విచారణ నాటకం ఆడుతున్నారని అన్నారు.నల్లబ్యాడ్జీలతో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో సి ఐ నాగబాబు రంగంలోకి దిగి బిఆర్ఎస్ కార్యకర్తలను సముదాయించే ప్రయత్నం చేశారు.ఆందోళనకారులు రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలుపడంతో భారీగా పోలీసులను మోహరించారు. దీంతో పట్టణంలో కాసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.





# కర్ర పట్టిన కాంతారావు..

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష హోదాలో ఉన్న భారతీయ రాష్ట్ర సమితి మధ్య రాజకీయ ఘర్షణలు వ్యక్తిగత స్థాయికి చేరుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల చోటుచేసుకున్న నిరసనలు, ఎదురెదురైన ధర్నాలు, మాటల యుద్ధాలు ఇప్పుడు శారీరక దాడుల దిశగా మళ్లుతున్నాయన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గతంలో కూడా అధికార, ప్రతిపక్షాల మధ్య ఉద్రిక్తతలు హింసాత్మక ఘటనలకు దారి తీసిన సందర్భాలు రాష్ట్ర రాజకీయాలలోనే కాక మణుగూరు చరిత్రలో కూడా ఉన్నాయి. అప్పట్లో పరస్పర దాడులు, కేసులు, అరెస్టులతో ప్రజాజీవితం స్థంభించిన దాఖలాలు కనిపించాయి. ప్రస్తుత పరిస్థితి కూడా అదుపు తప్పితే రాజకీయ పోరు రోడ్లపైకి రావచ్చన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వంపై ప్రతిపక్షం ఆగ్రహం పెరుగుతుండగా, అధికార పార్టీ కఠిన వైఖరి తీసుకుంటుందన్న విమర్శలు వస్తున్నాయి. ఈ అంతర్గత ఘర్షణలు కొనసాగితే శాంతిభద్రతలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు చర్చల ద్వారా పరిష్కరించాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. లేకపోతే రాజకీయ పోరు వ్యక్తిగత ప్రతీకారంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో ఈ పరిస్థితి ఎలా మలుపు తిరుగుతుందన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



- **బీఆర్ఎస్ నిరసన ఉద్రిక్తం..**
- **రాస్తారోకోలు, ధర్నాలతో నిరసన..**
- **సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తే ఊరుకోం : కాంగ్రెస్**
- **రెచ్చిపోయిన బీఆర్ఎస్ శ్రేణులు**
- **ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం తప్ప**
- **భవిష్యత్తులో ఏ ఒక్కరిని విడిచి పెట్టే ప్రసక్తే లేదు**
- **మాస్ వార్నింగ్ ఇచ్చిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు..**

**మణుగూరు, ఫిబ్రవరి 1, డీడీ9 వార్త**

భారతీయ రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిట్ విచారణకు నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కేంద్రంగా జరిగిన నిరసన రాజకీయ ఉద్రిక్తతకు దారి తీసింది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు ఆదివారం ఉదయం మణుగూరు అంబేద్కర్ సెంటర్ వద్ద పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేపడతామని బీఆర్ఎస్ నాయకులు ప్రకటించడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడికి చేరుకోవడంతో రెండు పార్టీల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సమయంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పక్కనే ఉన్న దుకాణంలో కర్రను చేతిలోకి తీసుకోవడం సంచలనం రేపింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని ఆయనను అడ్డుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉందని, తమ నిరసనను అడ్డుకునే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని రేగా కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అక్కడికి వస్తున్న సమయంలో పోలీసులు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. తమ పార్టీ కార్యాలయాలపై దాడులు జరుగుతున్నా, కార్యకర్తలపై దాడులు చేసినా పోలీసులు ఎందుకు స్పందించడం లేదని సీఐపై మండిపడ్డారు. ప్రతి పక్షాలను రెచ్చగొట్టే విధంగా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తే భవిష్యత్తులో ఒక్కొక్కరిని గుర్తు పెట్టుకుని మరీ తాట తీస్తామని హెచ్చరించారు. పరిస్థితి అదుపు తప్పుతుందన్న అంచనాతో పోలీసులు కాంగ్రెస్ నాయకులను ఆ ప్రాంతం నుండి పంపించేశారు. కొంతసేపటి పాటు అంబేద్కర్ సెంటర్ పరిసరాల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. పోలీసులు సమయానికి జోక్యం చేసుకోకపోతే ఆదివారం మణుగూరు ప్రాంతం యుద్ధ వాతావరణాన్ని తలపించేదని స్థానికులు వ్యాఖ్యానించారు. ఈ ఘటనలకు సంబంధించి పలువురు బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు సమాచారం. సిట్ నోటీసుల అంశం భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో మరింత ఉద్రిక్తతకు దారి తీసే సూచనలు కనిపిస్తున్నాయి.



# ఖైదీల జీవితాల్లో 'సుగంధం'.. భద్రాద్రి జైల్లో అగరబత్తుల తయారీ

- **ఆలయ నిర్మాల్యంతో హెర్బల్ అగరబత్తుల ఉత్పత్తి**
- **విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన జైలు సూపరింటెండెంట్ ఉపేందర్**

**భద్రాచలం, ఫిబ్రవరి 01 (డిడి9 వార్త)**

తప్పు చేసిన వారు శిక్ష అనుభవించడమే కాదు.. ఆ శిక్షా కాలంలోనే వారిలో పరివర్తన రావాలి.. విడుదలయ్యాక గౌరవప్రదమైన ఉపాధి దొరకాలి. ఇదే లక్ష్యంతో భద్రాచలం స్పెషల్ సబ్ జైలు యంత్రాంగం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఖైదీల ఉపాధి కోసం జైలు లోపలే అగరబత్తుల తయారీ కేంద్రాన్ని ప్రారంభించి, వారిని స్వయంశక్తి వైపు నడిపిస్తోంది. తాజాగా వీరు తయారు చేసిన హెర్బల్ అగరబత్తుల విక్రయ కేంద్రాన్ని (స్టాల్) ఆదివారం పట్టణంలోని రామాలయం ఉత్తర ద్వారం సమీపంలో జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్ ప్రారంభించారు.

భద్రాద్రి రామాలయంలో స్వామివారికి సమర్పించిన పూలను (నిర్మాల్యం) సేకరించి, ఎటువంటి రసాయనాలు లేకుండా, ఆరోగ్యానికి హాని కలగని రీతిలో ఈ హెర్బల్ అగరబత్తులను తయారు చేస్తున్నారు. విచారణ ఖైదీలకు ఈ పనిలో శిక్షణ ఇచ్చి, వారి చేతే స్వయంగా వీటిని ఉత్పత్తి చేయిస్తున్నారు. దీనివల్ల ఖైదీలకు చేతినిండా పని దొరకడమే కాకుండా, వారిలో సానుకూల మార్పు వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఉపేందర్ మాట్లాడుతూ.. "ఖైదీలు విడుదలయ్యాక సమాజంలో గౌరవంగా బతకాలన్నదే మా సంకల్పం. అగరబత్తుల అమ్మకాల ద్వారా వచ్చే లాభాలను పూర్తిగా ఖైదీలకే అందజేస్తాం. భవిష్యత్తులో జూట్ సంచుల తయారీని కూడా ప్రారంభిస్తాం" అని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సోమవారం రోజుల్లో కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద కూడా స్టాల్ అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ హితంగా తయారవుతున్న ఈ ఉత్పత్తులను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే జారే

- **ఉదయం 6 గంటల నుండి పర్యటిస్తున్న జారే ఆదినారాయణ.**
- **ఎమ్మెల్యేను చూసి అందరూ అభ్యర్థులు కూడా ఆయన బాటలోనే ప్రచారం ముమ్మురంగ చేస్తున్న వైనం అందరినీ ఆకట్టుకుంటున్నాయి.**



**అశ్వరావుపేట:ఫిబ్రవరి 1(డిడి9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కారం కనకదుర్గ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు అశ్వారావుపేట భవిష్యత్ అభివృద్ధికి కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి టింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి గల్లీ, ప్రతి వీధి సందర్శిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి నమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమై మాట్లాడటం, వారి బాధలను వినడం తనకు ఎప్పుడూ ముఖ్యమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రచార సమయంలో వార్డు ప్రజలు త్రాగునీటి నమస్య, సీసీ రోడ్ల లేమి, డ్రైనేజీ వ్యవస్థ నరిగా లేకపోవడం, వీధి దీపాల కొరత, పారిశుధ్య లోపాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జారె ఆదినారాయణ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని, మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 9 వ వార్డు అభివృద్ధిలో ముందుండే వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ. మాట ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ ఇది.9 వ వార్డులో అభివృద్ధి జరగాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే, ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండే నాయకత్వం అవసరం. అలాంటి నాయకురాలిగా కారం కనకదుర్గ నిలుస్తున్నారు. ఆమెకు మీరు ఇచ్చే ఒక్క ఓటు వార్డు అభివృద్ధికి పునాది అవుతుంది అని అన్నారు. అలాగే మహిళలు, పేదలు, యువత, వృద్ధుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎమ్మెల్యే వివరించారు. మహిళలకు ఆర్థిక భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యువత, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

# "మీటర్ పెట్టకుంటే జైలుకి పంపిస్తాం" – భయబ్రాంతులకు గురిచేస్తున్న నూతన సర్పంచ్

**జనగామ ఫిబ్రవరి 1(డిడి 9 వార్త)**

సర్పంచ్ ఒట్టేందు పోకడతో తండా వాసులు విల విల

రాయపర్తి మండలం ఎర్రకుంట గ్రామంలో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నూతన సర్పంచ్ హెచ్చరించడంతో గ్రామస్తుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. మీటర్ పెట్టకపోతే జైలుకు పంపిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల పేరుతో ప్రజలను భయపెట్టడం సరైంది కాదని, ముందుగా అవగాహన కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదే విదంగా పాలకవర్గానికి కూడా తెలియకుండా సర్పంచ్ తీరు నియంతృత్వంగా ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# పెద్దబీరవల్లిలో ఉచిత పశువైద్య శిభిరం

**బోనకల్,ఫిబ్రవరి01,(డీడీ9 వార్త):**

మండలంలోని పెద్దబీరవల్లి గ్రామంలో గ్రామంలో గ్రామ పశు వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు,ఉప సర్పంచ్ పీ రామారావులు ప్రారంభించారు,ఈ శిబిరానికి గ్రామ రైతులు తమ పశువులతో హాజరయ్యారు.మండల పశువైద్యాధికారి డాక్టర్ వై అన్వేష్ పశువులకు వివిధ పరీక్షలు నిర్వహించి,పశు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ నల్లజాతి పశువులు ఎక్కువగా ఎదకు వచ్చి శూలు కడతాయని తెలిపారు,పశుపోషకులు రాబోయే సీజన్‌లో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్లు ఎండి జావిద్,ఎం వెంకటేశ్వరరావు, స్థానిక గోపాల మిత్ర బొల్లెపోగు వాసు,వీరయ్య, పశు మిత్ర త్రివేణి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఇప్పగూడెం మినీ మేడారం : భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లింపు

**జనగామ ఫిబ్రవరి 1 (డిడి 9 వార్త )**

ఇప్పగూడెం గ్రామంలో నిర్వహించిన మినీ మేడారం ఉత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. అమ్మవారి కృప కోసం పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్తంభానికి పూలమాలలు, చీరలు కట్టి మొక్కులు చెల్లిస్తూ, కుటుంబ సంక్షేమం, ఆరోగ్యం, పంటలు బాగుండాలంటూ అమ్మవారిని ప్రార్థించారు. ఉత్సవ ప్రాంగణంలో సంప్రదాయ బోనాలు, కుంకుమ పూజలు, నైవేద్యాలతో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను నెరవేర్చుకున్నారు. భక్తుల రాకతో గ్రామం అంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. స్థానికుల సహకారంతో ఏర్పాట్లు సజావుగా జరిగాయని నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు, గ్రామ పెద్దలు తగిన చర్యలు తీసుకున్నారు. మినీ మేడారం ఉత్సవం విజయవంతంగా ముగియడంతో భక్తులు గ్యార వంశీ సంతృప్తి వ్యక్తం చేశారు.



# మధిర మున్సిపాలిటీని భారీ మెజారిటీతో గెలిపించి భట్టి విక్రమార్కకి బహుమానంగా ఇద్దాం

- **పార్టీ సిద్ధాంతాలకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి:కొండా సురేఖ**
- **మధిర లో మున్సిపల్ ఎన్నికల జిల్లా ఇంచార్జి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**మధిర,ఫిబ్రవరి01,(డీడీ9 వార్త):** మధిర మున్సిపాలిటీ 22 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు, ఆదివారం మధిరలో ఏర్పాటు మున్సిపల్ ఎన్నికల సమావేశంలో పాల్గొన్న ఆమె కష్టకాలం నుండి కాంగ్రెస్ పార్టీ కోసం అన్ని రకాలుగా కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పై స్థాయి నుండి కింది స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ ఉంటేనే పనులు జరుగుతాయి తెలియజేశారు. ప్రతి వార్డుకి ఐదుగురు చొప్పున కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్లు వేయడం జరిగిందన్నారు. వార్డులో గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థి కే కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

మున్సిపాలిటీలో గెలిచే అభ్యర్థులు మాత్రం అధికారంలో ఐదు సంవత్సరంలో ఉంటారని,రెండు సంవత్సరాలలో రాబొయ్యే అసెంబ్లీ ఎన్నికల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన వారు కీలకపాత్ర పోషించే అవకాశం ఉంటుందన్నారు. అందుకే ప్రతి ఒక్క వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కూడా కలిసిమెలిసి పని చేయాలని స్థానిక నాయకులకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపులకు తావులేదని పార్టీ సిద్ధాంతాలుకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలనీ ఆమె తెలియజేశారు,మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని,చైర్మన్ పదవి దక్కించుకునే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచించారు,22 వార్డుల్లో గెలిపించి ఇంచార్జి గా వచ్చిన నాకు బహుమతి గా ఇస్తారని ఆశిస్తున్నానని తెలియజేశారు.పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి ప్రతి ఒక్కరూ కష్టపడాలి,మధిర మున్సిపాలిటీ లో 22 వార్డులు గెలిపించి భట్టి విక్రమార్క కి బహుమానం గా ఇవ్వాలని నాయకులకు పేజ్ ఇన్చార్జిలకు తెలియజేశారు.

# జనగామ పై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

**జనగామ,ఫిబ్రవరి 1,(డిడి9 వార్త)** జనగామ నియోజకవర్గం లో కాంగ్రెస్ జండా ఎగురుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో అన్నారు

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో రాబోయే జనగామ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను మీడియా ముఖంగా అధికారికంగా ప్రకటించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ—— అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగాపార్టీ విధానాలకు అనుగుణంగా, వార్డు అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపి, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని తుది నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

ప్రజల నమ్మకానికి తగిన విధంగా, నగర అభివృద్ధి, ప్రజాసేవ, సమానత్వం అనే మూల సూత్రాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారని స్పష్టం చేశారు.







# ఐదవ రోజూ తగ్గని భక్తుల జోరు...

- **మేడారం మహాజాతర తర్వాత కూడా కొనసాగుతున్న మొక్కులు...**
- **వనంలో కొలువు దీరిన సమ్మక్క–సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు**
- **బుధ, గురువారాలు తిరుగు పండుగగా మారిన మేడారం**

**ఏటూర్ నాగారం క్రైమ్,ఫిబ్రవరి 1,(డిడి9 వార్త)**

మేడారం మహాజాతర అధికారికంగా ముగిసినప్పటికీ, భక్తుల రాక మాత్రం ఇంకా కొనసాగుతోంది. నాలుగు రోజుల పాటు అడవంతా లక్షలాది భక్తులతో నిండిపోయింది. ఎటుచూసినా చెట్లకిందనే విడిది చేస్తూ, యాటలను మొక్కులుగా సమర్పించారు. మూటముల్లే తలపై పెట్టుకుని, పిల్లాపాపలతో కలిసి బస్సుల్లో, వాహనాల్లో తరలివస్తూ భక్తుల తన్మయత్వాన్ని చాటుతున్నారు. జాతర అనంతరం కొత్తగా నిర్మించిన గద్దెలను చూడాలనే ఆకాంక్షతో జాతర తర్వాత కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు కొనసాగుతుండగా, దూరప్రాంతాల ప్రజలు భారీగా తరలివస్తున్నారని అధికారులు తెలిపారు. జంపన్నవాగులో చివరి దశ పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. ఆదివారం కూడా అలుపెరుగని విధంగా లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు.

**కిటకిటలాడిన ప్రధాన ప్రాంతాలు**


- దడ చిలకలగుట్ట
- జంపన్నవాగు
- ఆర్టీసీ వై జంక్షన్
- ఊరట్టం క్రాస్
- చింతల క్రాస్

**ఈ ప్రాంతాల్లో భక్తులతో కిటకిటలాడింది.**

బస్సులే కాకుండా ప్రైవేటు వాహనాల్లో కూడా పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు. గద్దెల వద్ద క్యూలైన్లు నిండిపోయాయి. ఎండోమెంట్ అధికారులు భక్తులు ఇబ్బంది పడకుండా సేవలు అందిస్తున్నారు.

# భద్రాచలం ప్రగతిపథం.. రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

- **డ్రైనేజీలు, సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**
- **అభివృద్ధే మా నినాదం.. గ్రామపంచాయతీ నిధులతో భద్రాచలం రూపుమార్చుతాం -- సర్పంచ్ పూనెం కృష్ణ దొర**
- **రూ.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం ఫిబ్రవరి 1(డిడి9 వార్త)** గ్రామపంచాయతీ అభివృద్ధి నిధులను సమర్థవంతంగా వినియోగించి భద్రాచలాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయడమే తన ధ్యేయమని భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ స్పష్టం చేశారు. 'అభివృద్ధే మా నినాదం'గా ముందుకు సాగుతున్నామని తెలిపారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం సర్పంచ్ పూనెం కృష్ణ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంపుల్ ఏరియాలో సుమారు రూ.20 లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణ పనులకు, సుందరయ్య నగర్‌లో రూ.20 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి, పంచాయతీ చెత్త ట్రాక్టర్ల ప్లాట్‌ఫారమ్‌ల మరమ్మతుల సహా మొత్తం రూ.50 లక్షల విలువైన అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

అనంతరం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా టెంపుల్ ఏరియాలో డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందుల నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. అలాగే భద్రాచలం చివరి ప్రాంతంగా ఉన్న సుందరయ్య నగర్‌లో నూతన రోడ్డు నిర్మాణంతో అక్కడి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవతలను దర్శించుకున్న ప్రముఖులు..!!

- **మేడారంలో ప్రముఖ శాఖల ఉన్నతాధికారుల పూజలు,,**
- **దేవతల పసుపు,,కుంకుమలె శ్రీరామ రక్షిత భక్తుల నమ్మకం,,**
- **డి ఎం అండ్ ఎచ్ ఓ,,ఎస్సి ఎస్టి టి పి అసోసియేషన్ కార్యదర్శి,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త ఫిబ్రవరి 01**



మేడారాన్ని సందర్శించిన వివిధ శాఖల ఉన్నతాదికారెలు దేవతలను దర్శించుకున్నారు, కోరినకోర్కెలు తీర్చె సమ్మక్కసారలమ్మలకు మొక్కులు సమర్పించుకున్నారు ఉమ్మడి వరంగల్ జిల్లా డి ఎం అండ్ ఎచ్ ఒ బోదెబోయిన సాంబశివరావు,,జాతీయ ఎస్సి ఎస్టి కమీషన్, సెక్రెటరీ ,,మడెబిక్షపతి ,,భూపాలపెల్లి ట్రాన్స్ కో డి ఈ ,కుటుంబ సమేతంగా దేవతలను దర్శించుకున్నారు, ప్రపంచంలోనె మేడారం ఓచరిత్రగా నిలిచిపోతుంది గతంలో కంటె ఈసారి మంత్రి సీతక్క ఎనలేనికృషి చేసి రాష్ట ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి శాశ్వతంగా పనులుచేయించడం ఎంతొగర్వకారణం అన్నారు గద్దెలవిస్తరణ పనులు ఎంతొ అద్భుతంగా ఉన్నాయన్నారు ఆదివాసిల సంస్కృతి,సంప్రదాయం కళ్లకు అద్దినట్లుగా ఉన్నాయన్నారు చరిత్రలో మేడారం పనులు నిలిచెవిధంగా ప్రభుత్వం చేపట్టిందన్నారు అంతేకాకుండా మేడారంలొ తెలంగాణామంత్రివర్గభేటి కావడం ఓ చరిత్రగా నిలిచిపోనుందని తెలిపారు కాంగ్రేసుప్రభుత్వం నిర్మాణాత్మక నిర్ణయలుగా నిలిచిపోతాయని తెలిపారు,,

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు

- **లింకు రహదారులకు రూ.16.35 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి**
- **కృతజ్ఞతలు తెలిపిన పైడిపల్లి కిషోర్ కుమార్,**
- **మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు**

**బోనకల్,ఫిబ్రవరి01,(డీడీ9 వార్త):** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతూన్నాయి మండల పరిధిలోని పలు గ్రామాల్లోని లింకు రహదారులకు బీటీ రోడ్లు వేసేందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.16.35 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావులు తెలిపారు.ఆదివారం డీడీ9 వార్తతో మాట్లాడుతూ ముష్టికుంట్ల నుంచి సీతంపేట గ్రామం వరకూ రూ.4.75 కోట్లు,రామాపురం నుంచి పాతర్లపాడు వరకు రూ. 2.60 కోట్లు,చొప్పకట్లపాలెం నుంచి దబ్బాకుపల్లి వరకు 2.50 కోట్లు,చిరునోముల నుంచి వత్సవాయి వరకు రూ.3.20 కోట్లు,బోనకల్ ఆర్అండ్ బి రహదారి నుంచి చిరునోముల వరకు రూ.3.30 కోట్లు మంజూరు చేసినట్లు కిషోర్ కుమార్, దుర్గారావు తెలిపారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మధిర నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క పనిచేస్తున్నారు,భవిష్యత్తు లో మండలంలో మరిన్ని అభివృద్ధి పనులకు భారీ ఎత్తున నిధులు మంజూరు చేసి అభివృద్ధిలో మండలాన్ని ప్రధమ స్థానంలో నిలబెడతమని వారు తెలియజేశారు.






# మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించండి మంత్రి కొండా సురేఖ గారు

- **.అధిక సంఖ్యలో వార్డులను గెలిపించి తొలిసారి అశ్వరావుపేట పురపాలక చైర్ పర్సన్ కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు.**

**అశ్వరావుపేట ఫిబ్రవరి 1(డిడి9 వార్త)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ అటవీ పర్యావరణ శాఖల మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అశ్వారావుపేట శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ నందు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు రాష్ట్రంలో రైతులు మహిళలు పేదలు యువతకు మేలు చేసే అనేక పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో కూడా అభివృద్ధి పనులు వేగంగా జరుగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ సమావేశంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు మాట్లాడుతూ అశ్వారావుపేట అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నూతన మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు తాగునీరు పారిశుద్ధ్యం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న గారు ముఖ్య ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు







# కెసిఆర్ కి సిట్ నోటీసులపై నిరసన..

- ప్రధాన రహదారిపై ర్యాలీ.
- గంటసేపు రోడ్డుపై బైఠాయింపు..

**ఫిబ్రవరి 01 డిడి9 వార్త వెంకటాపురం.** వెంకటాపురం మండల కేంద్రంలో కేసీఆర్ కి ఫోన్ టాపింగ్ పేరిట నోటీస్ ఇవ్వడంపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసిన బి.ఆర్.ఎస్ నాయకులు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై అంబేద్కర్ సెంటర్ నుండి ఎన్టీఆర్ సెంటర్ వరకు నిరసన వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు రహదారిపై కూర్చుని గంటసేపు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడో విదేశాల్లో ఉన్నటువంటి పోలీస్ అధికారులను ఇన్ని రోజులు ఎందుకు తీసుకురాలేదో ప్రజలే గమనిస్తున్నారని, ఇప్పుడు మునిసిపల్ ఎన్నికలు వచ్చాయి కనుక సీట్ నోటీసుల పేరుతో ప్రజలను పక్కదారి పట్టించి ఓట్లు దండుకుందాం అనే దురుద్దేశంతో మొన్న కేటీఆర్ నిన్న హరీష్ రావు ఇవాళ తెలంగాణ తెచ్చిన మొనగాడు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించినటువంటి కెసిఆర్ కి సీట్ నోటీస్ ఇవ్వడం వలన కాంగ్రెస్ పార్టీ ఎంతగా దిగజారిపోయి రాజకీయాలు చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

**ఆరు గ్యారంటీలు 66 అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ..**

బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు 66 అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేతగాక కాంగ్రెస్ మంత్రులతో సఖ్యత లేక బొగ్గు కుంభకోణంలో మంత్రులకు ప్రభుత్వానికి అంటుతుందని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో సిట్ నోటీసులతో రాజకీయం చేసి రాష్ట్ర మీడియా మొత్తం బిఆర్ఎస్ వైపు తిప్పే ప్రయత్నం చేస్తున్నారని, అసలు ఫోన్ టాపింగ్ ఎవరికి సంబంధించినది కెసిఆర్ కేం సంబంధం, ఫోన్ టాపింగ్ చేసినటువంటి పోలీస్ ఉన్నతాధికారులను విచారించాలని అది చేతకాక ఎన్నికలు వచ్చినప్పుడు టిఆర్ఎస్ పార్టీ వైపు మీడియాను తిప్పి చేతులు దులుపుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన మండిపడ్డారు. జరగబోయే మున్సిపల్ ఎలక్షన్ లో మెజార్టీ స్థానాలను టిఆర్ఎస్ పార్టీ గెలుచుకొని కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టెం రవికుమార్, వేల్పురి లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధి డర్రా దామోదర్, యువ నాయకులు చెరుకూరి సతీష్, బట్ట నాగేంద్ర, గడ్డం వివేక్, నామణసాయి, వార్డ్ మెంబర్ రాజేష్, యూత్ అధ్యక్షుడు కొండపర్తి నాని, సీనియర్ నాయకులు శాంతమూర్తి యాదవ్, ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, వి ఆర్ కే పురం సర్పంచ్ రమ్య, వీరభద్రారం సర్పంచ్ సోలం ఓంపతి, సూర్యుడు సర్పంచ్ ఇర్పా మురళి, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశేషంగా ఇమంది గణేష్ కు ప్రజల మద్దతు..

- **55వ డివిజన్లో బి ఆర్ ఎస్ ఎన్నికల ప్రచార హోరు...**
- **అందరికంటే ముందంజలో ఇమంది గణేష్..**
- **కారు గుర్తుకి ఓటేయాలని జోరుగా ప్రచారం.**

**ఫిబ్రవరి01 డిడి9 వార్త కొత్తగూడెం .** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో 55వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న ఇమంది గణేష్ ఇంటింటి ప్రచారం మంచి ఉత్సాహంగా కొనసాగింది.. ప్రచారంలో ప్రతి చోట చిన్న పెద్ద అందరూ కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలు అందాయని మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే రావాలని కారు గుర్తుకే ఓటేస్తామని మాటిస్తున్నారు.. స్థానికంగా కూలీలైన్ 55వ డివిజన్లో పుట్టి పెరిగిన ఇమంది గణేష్ కు విశేష మద్దతు లభిస్తుంది. స్థానికంగా నివాసం ఉంటూ అందరికీ అందుబాటులో ఉండే యువకుడు ఉన్నత విద్యావంతుడైన గణేష్ లాంటి యువ నాయకత్వం 55వ డివిజన్ కు చాలా అవసరమని ప్రజలు అంటున్నారు. ఎప్పుడు పాతవారికి పాత పార్టీలకు కాకుండా కొత్తవారు రావాలని జనం అభిప్రాయపడుతున్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలు ప్రతినిత్యం ఉండే సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యలను తీర్చేందుకు తప్పనిసరిగా కృషి చేస్తానని ఇమంది గణేష్ అందరికీ హామీ ఇస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ప్రచారంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడగట్టుకుని గెలుపు సాధించే దిశగా ప్రచారం చేస్తున్నానని ఇమంది గణేష్ నమ్మకంతో తెలిపారు..





